క్లుప్తంగా

అభివృద్ధికి సహకరించండి..



సంగెం : మండలంలోని కుంటపల్లి గ్రామ అభివృద్ధికి సహకరించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని గ్రామ కమిటీ అధ్యక్షుడు పెంతల ప్రతాప్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డిని ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు హనుమకొండలోని నివాసంలో ఆదివారం కలుసుకుని శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కమిటీ ఇటీవల ఎన్నికై ందని చెప్పారు. అభివృద్ధిలో ఎమ్మెల్యే చొరవ కీలకమన్నారు.

ఎస్సైకి అభినందన



చెన్నారావుపేట : స్థానిక ఎస్సై అరుణ్‌కుమార్‌ను కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం వేర్వేరుగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. ఎస్సైని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేశ్, నాయకులు బండి హరీశ్, మంద యాకయ్య, బీఆర్‌ఎస్ నాయకుడు, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ జున్నూతుల రాంరెడ్డి, నాయకులు కుండె మల్లయ్య, తదితరులున్నారు.

ఎస్సై రఘుపతికి..



ఖానాపురం : స్థానిక ఎస్సై రఘుపతిని యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట నాయకులు మొలకల మురహరి, నగరబోయిన మహేష్, చెడిపాక వినోద్ కుమార్, ఎండీ నజీర్, కుక్కల శంకర్, సులేమాన్, విజయ్, నాగరాజు. హర్షద్ తదితరులు ఉన్నారు.

బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా రాంబాబు



నర్సంపేట : బీజేపీ నర్సంపేట పట్టణ కమిటీ అధ్యక్షుడిగా శీలం రాంబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో మీడియాతో రాంబాబు మాట్లాడారు. బీజేపీ పాలనలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు ఖచ్చితంగా అందుతాయని చెప్పారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం

చెన్నారావుపేట : ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధమైన ఘటన మండలంలోని బాపునగర్‌లో శనివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. డప్పు హనుమంతుకు చెందిన పూరి గుడిసె ప్రమాదవశత్తు నిప్పు రవ్వలు అంటుకుని మంటలు చెలరేగాయి. దీంతో ఇంట్లో ఉన్న ఫర్నీచర్‌తోపాటు బట్టలు, బియ్యం, తదితర సామగ్రి కాలిపోయాయి. స్థానికులు చేరుకుని మంటలను చల్లార్చారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్ల పట్టివేత



సంగెం : ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్సై ఎల్.నరేశ్ తెలిపారు. ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. ఆదివారం ఉదయం హెడ్‌కానిస్టేబుల్ చందర్‌రావు సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లు కనిపించగా స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా మట్టి, మొరం తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఎస్సై స్పష్టం చేశారు.

బొడ్రాయి పునఃప్రతిష్ఠకు ఆమోదం

ఖిలా వరంగల్: శంభునిపేట దూపకుంట రోడ్డులోని ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో కాలనీ ప్రతినిధుల సమావేశం ఆదివారం జరిగింది. గ్రామ దేవత బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనను వైభవంగా జరుపుకునేందుకు అన్నికాలనీల ప్రజలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.



నర్సంపేట : పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజని



నర్సంపేట రూరల్ : పోలియో చుక్కలు వేస్తున్న ఆర్ఎంపీ మనోజ్‌లాల్



వర్ధన్నపేట : పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అరుణ

పోలియో రహిత సమాజమే లక్ష్యం

సాక్షి నెట్‌వర్క్ : పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఐదేళ్లలోపు వయస్కులైన చిన్నారులందరికీ చుక్కలు వేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు ఆకాంక్షించారు. నర్సంపేట, వర్ధన్నపేట, గీసుకొండ, చెన్నారావుపేట, సంగెం, దుగ్గొండి, నెక్కొండ, రాయపర్తి, నల్లబెల్లి, ఖానాపురం, పర్వతగిరి మండలాల్లో చిన్నారులకు ఆదివారం పోలియో చుక్కలు వేశారు.



సంగెం : చుక్కలు వేస్తున్న ఎంపీపీ కళావతి



దుగ్గొండి : చుక్కలు వేయిస్తున్న ఎస్సై పరమేశ్



పర్వతగిరిలో..



నర్సంపేట : చుక్కలు వేస్తున్న కౌన్సిలర్ విజయ్



నెక్కొండ : చుక్కలు వేస్తున్న డాక్టర్ అరుణ్



గీసుకొండ : చుక్కలు వేస్తున్న ఎంపీపీ సౌజన్య



రాయపర్తి : చుక్కలు వేస్తున్న ఎంపీపీ అనిమిరెడ్డి



నల్లబెల్లి : చుక్కలు వేస్తున్న ఎంపీటీసీ జయరావు



సంగెం : గవిచర్లలో చుక్కలు వేస్తున్న సంపత్‌రెడ్డి



ఖానాపురం : చుక్కలు వేస్తున్న ఎంపీపీ ప్రకాశ్



చెన్నారావుపేట : చుక్కలు వేస్తున్న డాక్టర్ సరోజ

వేడుకగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



నాటి ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

నల్లబెల్లి : మండల కేంద్రంలోని ఉదయశ్రీ హైస్కూల్‌లో 2003–24 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థుల ఆదివారం ఘనంగా సమ్మేళనం నిర్వహించారు. నాటి ఉపాధ్యాయులను సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనంద డోలికల్లో తేలియాడారు. బాల్యం నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. సహపంక్తి భోజనం చేశారు.

దివ్యాంగుడి మృతి.. అనాథైన కూతురు..



అనిల్ (ఫైల్)

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు తడక అనిల్ (38) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందాడు. రెండేళ్ల క్రితం అనిల్ భార్య సరిత మృతి చెందింది. శనివారం రాత్రి అనిల్ రక్తంతో వాంతులు చేసుకుని మృతి చెందాడు. అనిల్ మృతితో ఏడేళ్ల వయసు కురాలైన అతడి కూతురు అక్షయ అనాథగా మారింది. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు. అక్షయను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వైభవంగా బాలకుమారస్వామి జాతర



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎస్ఈ నరేష్

గంగారం : మండలంలోని మడగూడెం గ్రామ శివారులోని కిష్టాపురంలో చుంచ వారి ఇలవేల్పు బాలకుమారస్వామి జాతర వైభవంగా ప్రారంభమైంది. రెండోరోజు బాలకుమరస్వామి గద్దెల మీద నిలపడంతో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు గంగ స్నానం, రాత్రి 2 గంటలకు గుడి మెలుగుట తెల్లవారుజామున 4 గంటలకు హోరానికి వెళ్లుట కార్యక్రమాలు జరిగాయి. జాతరను పురస్కరించుకొని గ్రామంలో వాలీబాల్ క్రీడలను నిర్వహించారు. జాతర నిర్వహణ కమిటీ చుంచ వంశీయులు సీమ కుమారుడు రాజశేఖర్, పెద్ద వడ్డేలు పెండకట్ల వంశీయులు, పడిగ వడ్డెలు యాప వంశీయులు, తలపతులు చుంచ వంశీయులు, అర్థిబిడ్డ రావుల వంశీయులు పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం సారయ్య, ఎస్ఈ జనగాం నరేష్, ప్రొఫెసర్ ఈసం నారాయణ, తుడుందెబ్బ నాయకులు వట్టం ఉపేందర్, వరంగల్ నిట్ రీసెర్చ్ స్కాలర్ చుంచ విజయకుమార్, చుంచ వంశీయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ధరణి దరఖాస్తుల పరిశీలన



సంగెం : ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశించడంతో రెవెన్యూ అధికారులు సమాయత్తం అవుతున్నారు. ఆదివారం సెలవు దినమైనా మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ జి.రాజ్ కుమార్, సిబ్బంది విధులకు పూర్తిస్థాయిలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ గ్రామాల పరిధిలో ధరణి పోర్టల్ కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, సమర్థవంతంగా వ్యవహరించాలని సిబ్బందిని తహసీల్దార్ ఆదేశించారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు బాలాజీ, శారద తదితరులు పాల్గొన్నారు.

8న ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనం

వరంగల్ చౌరస్తా: ఈనెల 8న మహాశివరాత్రి పర్వదినాన హనుమకొండ హయగ్రీవాచారి మైదానంలో ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంస్థ చైర్మన్ ఏనుగుల రాకేష్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు వరంగల్ స్టేషన్ రోడ్డులోని గ్రాండ్ గాయత్రి హోటల్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా గంగాధర శాస్త్రి, రాధా మనోహర్‌దాస్ ప్రవచనం, సప్తహారతి, పేరిని శివతాండవం, ప్రముఖ సినీ సంగీత దర్శకులు, గాయకులు వందే మాతరం శ్రీనివాస్, చరణ్, అర్జున్, సినీ, జానపద కళాకారుల రానున్నారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బొమ్మ నాగరాజు, కార్పొరేటర్ రవినాయక్, కత్తుల అభిషేక్, దీపక్, సుకాంత్, వేలేరు ఎంపీటీసీ భూపతి రాజు, అమరేష్, రాజేష్, క్రాంతి, మండల సురేష్, యశ్వంత్, లక్ష్మణ్, సతీష్, గణేష్, నాగరాజు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆదర్శప్రాయుడు

గీసుకొండ : భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఆదర్శప్రాయుడని అంబేడ్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ కన్వీనర్ బండి అశోక్ తెలిపారు. గొర్రెకుంటలోని అంబేడ్కర్ విగ్రహానికి ఆదివారం ఆయన ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 'అంబేడ్కర్‌ను నిరంతరం గౌరవించుకుందాం' కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడారు. ప్రతీనెల రెండో ఆదివారాల్లో అంబేడ్కర్ విగ్రహాలను శుభ్రం చేసి ఆయన సేవలను స్మరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నమిండ్ల చిన్నస్వామి, అంబేడ్కర్ సంఘం జిల్లా కార్యదర్శి బందెల అరుణ్‌కుమార్, స్వేరోస్ జిల్లా అధ్యక్షులు ఇంద రాజ్‌కుమార్, నాయకులు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

'లింగమూర్తి సేవలు చిరస్మరణీయం'



సమావేశంలో మాట్లాడుతున్న బండా ప్రకాశ్

వరంగల్ చౌరస్తా: కార్మిక నాయకుడు, తెలంగాణ ఉద్యమనేత కూరపాటి లింగమూర్తి సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ కొనియాడారు. వరంగల్ చౌరబౌళిలోని పద్మశాలి భవనంలో ప్రింటింగ్, బైండింగ్ ప్రెస్ వర్కర్స్ యూనియన్, లింగన్న మిత్ర బృందం ఆధ్వర్యంలో లింగమూర్తి సంస్మరణ సభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా లింగమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బండా ప్రకాశ్ మాట్లాడుతూ లింగమూర్తి సమాజానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. సమావేశంలో చంద్రమౌళి, గంగుల దయాకర్, తౌటం భాస్కర్, సదానందం, గుండేటి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి



ఐనవోలు : వరంగల్ లోక్‌సభ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరుతూ న్యాయవాది డాక్టర్ గోపిక రాణి ఆదివారం బీజేపి రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేశారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇప్పటికే 9 స్థానాలకు బీజేపీ అధిష్టానం అభ్యర్థులను ప్రకటించగా మిగిలిన ఎనిమిది స్థానాల్లో వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తాను ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానని చెప్పారు. డాక్టరేట్ పొందిన ఎస్సీ మహిళగా, సీనియర్ న్యాయవాదిగా తనకు మంచి గుర్తింపు ఉన్నట్లు రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ పెద్దలకు వివరించినట్లు తెలిపారు.

అవగాహనతోనే జీవితంలో ఉన్నతి

● ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేషనల్ శ్రీసత్య



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీసత్య

పర్వతగిరి : సమాజంలో చోటు చేసుకుంటున్న మంచి, చెడులతోపాటు మానసిక వికాసంపై అవగాహన కలిగి ఉంటేనే జీవితంలో ఉన్నతి సాధించగలరని ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్ శ్రీసత్య స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా ఆటపాటల్లోనూ రాణించాలని సూచించారు. శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యవంతులయ్యే దిశగా కార్యాచరణ రూపొందించుకుని క్రమశిక్షణతో అమలు చేయాలని చెప్పారు. సమాజంలో వస్తున్న అభివృద్ధిని అధ్యయనం చేయాలని తెలిపారు. అన్ని విషయాలపైనా అవగాహన పెంచుకోవడాన్ని అలవర్చుకుంటే ఎంతటి లక్ష్యాన్నైనా సులువుగా సాధించవచ్చన్నారు. విద్యార్థులు చదువుల్లో రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెప్పారు. సమస్యలు ఎదురైనా వెరవక సరైన అవగాహనతో జయించవచ్చిన తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సై రవీందర్‌రెడ్డి, హెచ్‌డబ్ల్యూఓ రవికుమార్, సిబ్బంది రాజు, సంతోశ్, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

పాలకులపై ఉద్యమాలే కర్తవ్యం



సమావేశంలో మాట్లాడుతున్న అబ్బాస్

నర్సంపేట : పాలకులు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్మించడమే కర్తవ్యంగా సీపీఎం శ్రేణులు జీవించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు అబ్బాస్ కోరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన నియోజకవర్గ ముఖ్యనాయకులతో స్టడీ సర్కిల్‌కు అబ్బాస్ హాజరై మాట్లాడారు. బూర్జువా పార్టీల పాలనలో పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడడం సహజమని చెప్పారు. శ్రేణులు నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలపై అధ్యయనం చేసి ప్రజలను చైతన్యవంతం చేసి పోరాటాల దిశగా నడిపించి పరిష్కారానికి బాటలు వేయాలని తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక పేదలు మరింత దారిద్ర్యంలోకి నెట్టి వేయబడ్డారని, కార్పొరేట్ శక్తులు మరింత సంపన్నమయ్యాయని చెప్పారు. ప్రజలపై భారాలు మోపుతూ సంపన్నులకు కోట్లాది రూపాయల రాయితీలిస్తున్న దుర్మార్గం నెలకొందని గుర్తు చేశారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, తదితర అనేక సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్రను తిప్పికొట్టాలన్నారు. రానున్న పార్లమెంటు పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్,నాయకులు ఆంజనేయులు, అక్కపెల్లి సుధాకర్, కట్కూరి శ్రీనివాస్‌రెడ్డి, మొగులోజు శారద, జగన్నాథం, కార్తీక్, వజ్జంతి విజయ, ఫరీదా, బిట్ర స్వప్న, సింగారపు బాబు, విలియం కేరీ పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే..

● ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి రవి



నివాళులర్పిస్తున్న రవి, నాయకులు

నర్సంపేట రూరల్ : ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి స్పష్టం చేశారు. నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లిలో ఆ పార్టీ నాయకుడు పిట్టల లక్ష్మినారాయణ సంతాప సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ చిత్రపటానికి రవి, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రవి మాట్లాడారు. లక్ష్మినారాయణ నిత్యం ప్రజల పక్షాన పోరాటాలు నిర్మించారని చెప్పారు. పార్టీ వ్యవస్థాపకుడు మద్దికాయల ఓంకార్ నాయకత్వంలో భూపోరాటాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడడమే లక్ష్మినారాయణకు నిజమైన నివాళి అని చెప్పారు. కార్యక్రమంలో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్, జిల్లా నాయకులు ఈర్ల పైడి, మంద రవి, నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాబురావు, కన్నం వెంకన్న, కొత్తకొండ రాజమౌళి, మల్లిఖార్జున్, దామ సాంబయ్య, జన్ను రమేశ్, మాషుక్, మార్త నాగరాజు, బత్తిని కుమారస్వామి, బడిమె సురేందర్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ డివిజన్, మండల అధ్యక్షులు వీరే..

గీసుకొండ : జిల్లా పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్ల, మండలాలకు అధ్యక్షులను బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ నియమించారు. గ్రేటర్ వరంగల్‌లోని 12వ డివిజన్‌కు విప్ప సుధాకర్, 13కు జన్ను నాగరాజు, 18కి వస్కుల అజయ్, 19కి మామిడాల సతీశ్, 20కి పైర్థ సజన్, 21కి కోమాకుల నాగరాజు, 22కు సమ్మెట శ్రీనాథ్, 23కు తోట సురేశ్, 24కు జట్లింగ్ శివప్రసాద్ సా, 25కు సిరిసిల్ల అశోక్, 26కు అకెనె సాగర్, 27కు తమ్మిశెట్టి క్రాంతి, 28కి రామిని సుమన్, 32కు వంచనగిరి రాజ్‌కుమార్, 33కు ముద్దసాని కృష్ణ, 34కు రఫీ, 35కు వైట్ల గణేశ్, 36కు పుప్పాల శ్రీనివాస్, 37కు నంద్రె అమర్, 38కి అంకల జనార్థన్, 39కి బోరిగం నాగరాజు, 40కి ఆకుతోట రాజు, 41కి కార్నే వాసుదేవ్, 42కు తాళ్లపెల్లి అర్జున్‌లను అధ్యక్షులుగా నియమించినట్టు ప్రకటనలో పేర్కొన్నారు. దుగ్గొండి మండలానికి నెదూరి రాజేందర్, చెన్నారావుపేటకు సంగెం శంకర్, ఖానాపూర్‌కు అబోతు రాజు యాదవ్, నల్లబెల్లికి బోడిరెడ్డి ప్రతాప్‌రెడ్డికి, నర్సంపేట రూరల్‌కు మహేందర్‌రెడ్డి, నెక్కొండకు వేణుగోపాల్‌రెడ్డిలను అధ్యక్షులుగా నియమించినట్లు వివరించారు.

నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలి



సిబ్బందికి సూచనలిస్తున్న శ్రీనివాసరావు

ఆత్మకూరు : ఎండాకాలం దృష్ట్యా గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్య తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ వి.శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండలంలోని గుడెప్పాడ్‌లో గ్రామపంచాయతీ సిబ్బందితో ఆయన మాట్లాడి పలు సూచనలు చేశారు. స్థానిక అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ నీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. నీటి సమస్య గ్రామాల్లో సందర్శించి సమస్యను త్వరగా పరిశీలించాలన్నారు. గ్రామస్తులు కూడా నీటిని వృధా చేయకుండా అవసరం మేరకే వినియోగించుకోవాలని సూచించారు. నీటి సమస్య అధికంగా ఉంటే సమస్య పరిష్కారానికి తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ చంద్రు, ఏఈ సతీష్, పంచాయతీ సెక్రెటరీ క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

శివానంద ట్రస్టు సేవలు ప్రశంసనీయం

వరంగల్: ప్రజాసేవలో శివానంద గురు కల్చరల్ ట్రస్టు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ అన్నారు. హనుమకొండలోని సప్త గురుధామంలో శివానంద ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ త్రిపురనేని గోపీచంద్ మాట్లాడుతూ సనాతన సంప్రదాయ ఆచరణ పద్ధతులు, విద్య, వైద్యం, ఆహారం, ఆరోగ్యం, భద్రత, మహిళల రక్షణ విషయాలపై సదస్సులు, సింపోజీఎం నిర్వహిస్తామని చెప్పారు. మరో ట్రస్ట్ బండారు సాయినారాయణ మాట్లాడుతూ వచ్చిన భక్తులు, ప్రజలకు ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశామని తెలిపారు.